క్లుప్తంగా

పోలీసులు దృఢంగా ఉండాలి



భీమవరంలో పోలీసు పరేడ్‌లో మాట్లాడుతున్న ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు

సాక్షి, భీమవరం: పోలీస్ సిబ్బంది శారీరక, మానసికంగా దృఢంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని జిల్లా అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు అన్నారు. భీమవరం మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం సివిల్, ఏఆర్, హోంగార్డ్స్ పోలీసు సిబ్బందికి పరేడ్ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురైతే జిల్లా పోలీస్ ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలన్నారు. నిత్యం వ్యాయామం, యోగా చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు దృఢంగా ఉండగలుగుతారని ఏఎస్పీ సూచించారు. కార్యక్రమంలో భీమవరం డీఎస్పీ బండారు శ్రీనాథ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు అభినందనలు



ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

సాక్షి, భీమవరం: రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ యు.రవిప్రకాష్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి కలిసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు బడుగు అశోక్‌బాబు, రాష్ట్ర సెక్రటరీ కామన నాగేశ్వరరావు, భీమవరం నియోజకవర్గ ప్రెసిడెంట్ పేపేటి పెద్దిరాజు, జనరల్ సెక్రటరీ బేతపూడి లోకేష్, రామాని కాస్ట్రో, ఏజీపీ యు.వరప్రసాద్ తదితరులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

పాలకోడేరు: తన మరదలు కనిపించడం లేదని బావ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు పోలీసులు తెలిపారు. శృంగవృక్షం గ్రామంలోని ఆర్‌సీఎం చర్చి ఏరియాకు చెందిన లక్ష్మి సరస్వతి(23) ఇంటర్ చదివి ఇంటి వద్దే ఉంటోంది. ఈమె తల్లి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లింది. ఇదిలావుండగా అదే గ్రామంలో ఉంటున్న తన అక్క ఇంటికి లక్ష్మి సరస్వతి ఈనెల 4వ తేదీన అన్నప్రాసన ఫంక్షన్‌కు వెళ్లింది. అదే రోజు మధ్యాహ్నం వాష్ రూమ్‌కి వెళతానని చెప్పి తిరిగి రాలేదని ఆమె బావ మంద ప్రవీణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా అదే వీధిలో ఉంటున్న మురాల కిరణ్ అనే వ్యక్తితో తరచూ తన మరదలు మాట్లాడేదని, అతనిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

శక్తీశ్వరస్వామిని తాకిన ఆదిత్య కిరణాలు

ఆకివీడు: మండలంలోని స్థానిక పెద్దింటి అమ్మవారి ఆలయంలోని శక్తీశ్వరస్వామి విగ్రహాన్ని సూర్య కిరణాలు శుక్రవారం తాకాయి. ఉదయాన్నే ఆలయానికి వచ్చిన భక్తులకు ఏడాదికి ఒకసారి కన్పించే అద్భుతమైన సంఘటనను తిలకించి, పులకించారు. భక్తులు తండోప తండాలుగా వచ్చి శక్తీశ్వరుడ్ని తిలకించి ఆనందంతో పరవశించిపోయారు. తొలుత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గత నెలలో సూర్యకిరణాలు అమ్మవారిని తాకిన విషయం విదితమే.

నేటి నుంచి దర్శనాలు నిలుపుదల

స్థానిక పెద్దింటి అమ్మవారి ఆలయంను దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేసేందుకు ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ భక్తుల దర్శనాన్ని నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ ఈవో రంగరాజు తెలిపారు.

ప్రజారోగ్య భద్రతే సీఎం జగన్ ధ్యేయం

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోండి
- ప్రజలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచన



భీమవరం: సీహెచ్‌బీఆర్‌ఎం స్కూల్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వీరవాసరం: మదుగు పోలవరం లంకలో జరిగిన వైద్య శిబిరంలో బీపీ పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే గ్రంధి



పాలకోడేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



ఆకివీడు: దుంపగడప గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు



కాళ్ల: పెద అమిరంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న పీవీఎల్, మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరరావు



ఉండి: మహదేవపట్నంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

భీమవరం(ప్రకాశం చౌక్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా వేల కోట్లు ఖర్చు చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని చింతలపాటి బాపిరాజు మున్సిపల్ స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రోగులతో మాట్లాడి శిబిరంలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు సేవలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు స్థానికంగానే స్పెషాల్టీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకువచ్చారన్నారు. ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యకు గురైనా అశ్రద్ధ వహించకుండా ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని కోరారు. సురక్ష శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు, బీపీ, షుగర్ తదితర 14 రకాల పరీక్షలు చేయడంతో పాటు 120 రకాల మందులు కూడా అందజేస్తున్నారన్నారు. రోగి అనారోగ్య పరిస్థితిని గుర్తించి మెరుగైన వైద్యం అవసరం అయితే ఆరోగ్యశ్రీ పథకంలో కార్పొరేట్ ఆసుపత్రులలో వారిని చేర్పించి ఉచితంగా వైద్య సేవలు అందింస్తారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో అన్ని వైద్య విభాగాల స్పెషలిస్టులు వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జేసీఎస్ కన్వీనర్లు గాదిరాజు సుబ్రమణ్య రాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, పార్టీ నాయకులు కోడే యుగంధర్, కోమటి రాంబాబు, ముత్యాల బుజ్జి, బొర్ర వాసు, పిప్పల నాని, కొప్పర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

బీపీ పరీక్ష చేయించుకున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: మదుగు పోలవరం లంకలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అక్కడున్న వైద్యులతో బీపీ చెక్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు పొందాలని అన్నారు. అన్ని రకాల పరీక్షలు కూడా శిబిరంలో ఉచితంగా చేస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొలగాని సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ధర్మారావు, సర్పంచ్ బోణం నాగ పరమేశ్వరరావు, గూడూరి ఓంకార్, జొన్నల రాధాకృష్ణ, మల్లుల పాటియ్య, బండి బాలాజీ, పోరుకు అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

పాలకోడేరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల చాంబర్ మండల ప్రధాన కార్యదర్శి, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ అన్నారు. విస్సాకోడేరు జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళి గంగాధర్ రావు, సొసైటీ చైర్మన్ గడ్డం జోషి , కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ డిఆర్స్ స్వర్ణలత, ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు),మాజీ సర్పంచ్ పెనుమత్స శ్రీనివాసరాజు, చెల్లబోయిన పాపారావు, దుండి అశోక్ బాబు, వైఎస్సార్ సీసీ నాయకులు పిన్నమరాజు పృథ్వీ రాజు , సహదేవరాజు, కోళ్ల ఫారం శ్రీనివాస్ రాజు, ఉప సర్పంచ్ కందుల నాగరాజు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, పేదపూడి లక్ష్మిపతి, ఉప ఎంపీపీలు ఆదాడ లక్ష్మితులసి ,నరేష్, సర్పంచ్‌లు జంగం సూరిబాబు, ఇంజేటి మరియమ్మ, కడలి విజయలక్ష్మి, సొసైటీ మాజీ చైర్మన్ సమంతకుడి మారాజు (బాబు), బొక్క రాంబాబు, రిచి జాన్ కిడ్స్ పంచాయతీ కార్యదర్శి జార్జ్ ప్రసాద్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి గడప చెంతకే వైద్యం

ఆకివీడు: రాష్ట్రంలో పేదల గడప చెంతకే వైద్యాన్ని అందించిన గొప్ప దార్శనిక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. మండలంలోని దుంపగపడ గ్రామంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, ఎస్కే. హుస్సేన్, సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు, గ్రామ వైసీపీ నాయకులు కొట్టు మాణిక్యాలరావు, ఆంజనేయులు, అట్లూరి సంజయ్, కోయ అయ్యన్న, కుర్లెళ్ల పోలు, మద్దా సుధాకర్, సీతారామరాజు, ఎంపీడీఓ కందుల వాణీ, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశ, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత సీఎం జగన్

కాళ్ల: రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ తరహాలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. కాళ్ల మండలం పెదమిరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పీవీఎల్ నరసింహ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, జడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు, జవ్వాది సత్యనారాయణ, బిరుదు గడ్డ రమేష్, జవ్వాది కిషోర్, తహసీల్దార కృష్ణారావు మండల పరిషత్ ఏవో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి కనకారావు, వీఆర్వోలు, వైద్యులు గులాబీ రాజ్ కుమార్, సరాబు సునీల్, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం

ఉండి: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం ఉండి మండలం మహదేవపట్నం రెండవ సచివాలయ పరిధిలో ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు, ఏఎంసీ చైర్మన్ నక్కా వెకంటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండలపార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, హరివర్మ పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- పాలకోడేరులో గడపగడపకు మన ప్రభుత్వం



పాలకోడేరు దళితవాడలో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

పాలకోడేరు: క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. మండల కేంద్రమైన పాలకోడేరు సచివాలయం 2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం రెండో రోజు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పీవీఎల్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 175/175 సీట్లుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ భేరీ మోగిస్తుందని పీవీఎల్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటిదాకా వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబు బయట తిరిగాడని, ఇప్పుడు పక్కా ఆధారాలతో జైలు ఊచలు లెక్క పెడుతున్నాడని విమర్శించారు. ఇంకా చాలా కేసులు చంద్రబాబు కోసం ఎదురు చూస్తున్నాయని తెలిపారు. కేసుల నుంచి బయట పడటం చంద్రబాబు వల్ల కాదని స్పష్టం చేశారు. గ్రామంలో సత్యనారాయణ అనే వ్యక్తి చనిపోతే 5 లక్షలు పరిహారం జగనన్న మంజూరు చేశారని ఆ సాయం ఇప్పుడే ఆయన భార్యకు అందించామన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో అభివృద్ధి అనేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, కునాదరాజు, కష్ణంరాజు, దొడ్డి యోహాను రంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, ఎంపీటీసీలు కే నాగలక్ష్మి, పెన్మత్స వెంకటలక్ష్మి, పాలా జ్యోతి, షేక్ పాపా సాహెబ్, సీతారామరాజు, పెన్మత్స వెంకటరాజు, బొక్కా రాంబాబు గెద్దం జోషి పంపన శ్రీను, గోడి భూషణం, చిల్లారత్నరాజు షేక్ హుస్సేన్, కడలి శ్రీను నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ ప్రాధాన్యం



గ్రామంలో పాదయాత్ర చేస్తున్న పీవీఎల్ నర్సింహరాజు తదితరులు

కాళ్ల: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. కాళ్ల మండలం వేంపాడు, కోపల్లె గ్రామల్లో శుక్రవారం ప్రజాసంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు మౌలిక వసతులు కల్పించడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. వేంపాడు గ్రామంలో నాలుగున్నర ఏళ్లలో గ్రామంలో సుమారు రూ.7.50 కోట్లు సంక్షేమ పథకాలు వివిధ పథకాల ద్వారా ప్రజలకు అందించామన్నారు. అంతేకాకుండా సుమారు మూడు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. అదేవిధంగా కోపల్లె గ్రామంలో సుమారు రూ. 8 కోట్లు సంక్షేమ పథకాలు రూపంలో ప్రజలకు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు ఇర్రింకి పద్మావతి, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్, వీరమల్లు బోసు, వేగేశ్న సుమన్, వేగేశ్న సూరిబాబు, వీరమల్లు గంగయ్య, మన్నే నాగరాజు, మంతెన రామ్ కుమార్ రాజు, దంతులూరి కోటేశ్వరరాజు, బుంగా ఆదాము, నిమ్మల వెంకటరత్నం, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన ఏఆర్‌కేఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. డీఎం గిరిధర్ కుమార్ మాట్లాడుతూ ఇతర దేశాల్లో పెద్ద హోదా గలవారు సైతం మొక్కలు పెంచుతారని, దీనితో పాటు పరిశుభ్రత పాటించడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరిస్తారన్నారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సౌజన్యంతో 27 మొక్కలను నాటినట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎ.సత్యనారాయణ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పట్టణాభివృద్ధికి కృషి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 6వ వార్డు గాదిరాజు వారి వీధిలో రూ.39 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగేళ్లలో పట్టణంలో వార్డుల వారీగా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజల అభీష్టం మేరకు సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. భీమవరం జిల్లా కేంద్రం కావడంతో నిత్యం జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ అవసరాల నిమిత్తం పట్టణానికి వస్తున్న నేపథ్యంలో అభివృద్ధి, సుందరీకరణకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

వేగంగా ఎస్టీపీ ప్లాంట్ పనులు

టిడ్కో ఇళ్లకు సంబంధించి అక్కడి ప్రజలు వాడిన నీటిని శుద్ధిచేసి కాలువలోకి వదిలేందుకు నిర్మిస్తున్న ఎస్టీపీ ట్యాంక్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్మే గ్రంధి శ్రీనివాస్ ఇళ్ల లబ్ధిదారులకు వివరించారు. ఈ ప్లాంట్ పూర్తికాగానే లబ్ధిదారులకు ప్లాట్లు అప్పగిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎంతఃత్రినాధ్‌రావు, ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడూరి ఉమాబాల, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పార్టీ కన్వీనర్ తోట భోగయ్య, కార్పొరేషన్ల డైరెక్టర్లు కామన నాగేశ్వరరావు ,రేవూరి గోగురాజు, ఆశ్రం డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు, కోడే యుంగధర్ తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకూ పైప్‌లైన్ విస్తరణ

ఆకివీడు: పల్లెల్లోని మారుమూల ప్రాంతాల్లో నివశించే ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు పైప్‌లైన్ల విస్తరణ పనులు చేపడుతున్నట్లు జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. జల జీవన్ మిషన్ నిధులు రూ. 42.15 లక్షల వ్యయంతో మండలంలోని కాళింగగూడెంలో పైప్‌లైన్ నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ కుళాయి వసతి లేని ఇళ్లకు ఉచిత కనెక్షన్లు మంజూరు చేస్తారని చెప్పారు. గ్రామంలో 3.921 మీటర్ల మేర పైప్‌లైన్ పనులు చేపడతారని చెప్పారు. గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఉండి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్‌నాయకులు, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు చొరవతో మంచినీటి చెరువు తవ్వించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఎలినాటి వెలమ కార్పొరేషన్ చైర్మన్ తంగి పుష్కరరావు, వైసీపీ మండల కమిటీ అధ్యక్షుడు అన్యోం కృష్ణ, గ్రామ సర్పంచ్ గురువెల్లి అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ జీ. రఘు ప్రసాద్, ఎంపీటీసీ బొడ్డుపల్లి రోహిణీ, మాజీ ఎంపీటీ హనుమంతు మధుసూధనరావు, మాజీ ఉపసర్పంచ్ మూల జగదీష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఆకివీడు: తల్లి గర్భంలో ఉన్న పసి కందు కూడా ఆరోగ్యంతో జన్మించాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని స్థానిక నగర పంచాయతీ 16వ వార్డు ఇన్‌చార్జి కొంచాడ బాబ్జీ చెప్పారు. వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తీ ఆరోగ్యానికి జగనన్న భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. బీపీ,సుగర్ వ్యాధి గ్రస్తుల దగ్గర నుంచి గుండె జబ్బుల వరకూ మూడు వేలకు పైగా రోగులకు ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం అందజేస్తున్నారన్నారు. పౌష్టికాహారంతో మరింత ఆరోగ్యం పొందాలన్నదే ఆయన ఆశయమన్నారు. పౌష్టికాహారాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రతీ గర్భిణీ, బాలింత తినాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు లాబాని రామారావు, అంగన్‌వాడీ కార్యకర్త, వలంటీర్‌లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

వీరవాసరం: ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం మదుగు పోలవరం లంకలో జల జీవన్ మిషన్ పథకంలో రూ.19.90 లక్షల నిధులతో నిర్మించిన పైపులైన్, సంపును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఇందులో భాగంగానే మొదటి విడత జల జీవన్ మిషన్ పథకంలో రూ.20 కోట్లు నిధులు మంజూరు కాగా నియోజకవర్గ పరిధిలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

సాక్షి, భీమవరం: పట్టణంలోని గునుపూడి గరువుపేటకు చెందిన మద్దా ఆశాకిరణ్‌ను కొట్టి గాయపర్చిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఏఎస్సై కె.శ్రీనివాసరావు తెలిపారు. కె.సూర్యప్రకాష్, జి.ప్రేమ్‌కుమార్‌లు గొడవ పడుతుండగా ఆశాకిరణ్ మోటార్ సైకిల్‌పై వెళ్తూ ప్రశ్నించినందుకు ప్రేమ్‌కుమార్ తన తండ్రితో కలిసి అతనిని కొట్టి గాయపర్చారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అదృశ్యమైన వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొవ్వాడ అన్నవరం గ్రామానికి చెందిన నున్న వెంకటేశ్వర్లు (76) గత నెల 22న ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఈనెల 2న అతని బంధువు ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శుక్రవారం ఒక రైతు చెరువు గట్టు వద్ద వెంకటేశ్వర్లు అనుమానస్పదంగా మృతి చెందినట్లు అతని కుమారుడు నున్న సూరిబాబు ఫిర్యాదు మేరకు ఎస్సై బి.మోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.